ENADU

20 JUN 2020

## బందోబస్తు మధ్య రాకపోకలకు పత్రాలు జారీ

**యానాం:** యానాంలో కరోనా కట్టడికి రాకపోకలకు ఆంక్షలు విధించగా, కావాల్సిన వారికి అనుమతి పత్రాలు జారీ చేస్తున్నారు. అందుకు స్థానిక ఎస్టీపీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్ద ఎత్తున ప్రజలు చేరారు. శుక్రవారం 400 మందికి పత్రాలను అందించారు. పత్రాలజారీ ప్రక్రియను పరిపాలనాధికారి శివరాజ్‌మీనా పరిశీలించారు.

## 'పాస్‌విధానంతో వ్యాపారులకు తీవ్ర నష్టం'

యానాం, న్యూస్‌టుడే: యానాం చుట్టూ చెక్‌పోస్టులు పెట్టి, రాకపోకలకు అనుమతి తప్పనిసరి చేయడంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని అన్నాడీఎంకే పార్టీ కార్యదర్శి మంచాల సత్యసాయికుమార్ ఆరోపించారు. ఓ పక్క దేశాన్ని అన్‌లాక్ చేస్తుంటే ఇక్కడ అందుకు విరుద్ధంగా చేయడం సరికాదన్నారు.

## పర్యవేక్షణ బాధ్యత ఐఏఎస్‌లకు: మల్లాడి

**యానాం:** కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యశాఖ, ప్రకృతి వైపరీత్య విభాగాల అధికారులు మాత్రమే పర్యవేక్షించడం అసాధ్యమని, ఇతర శాఖల ఐఏఎస్‌లు కూడా బాధ్యతలను తీసుకోవాలని ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. ఆ మేరకు వారికి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు.

PRAJA SAKTHI

20 JUN 2020

## అధికారుల నిర్ణయాలతో ఇబ్బందులు

**యానాం** : యానాంలో ప్రభుత్వ యంత్రాంగం అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నాడిఎంకె పార్టీ యానాం విభాగం ప్రధాన కార్యదర్శి మంచాల సత్యసాయికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యానాం చుట్టూ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి యానాంలో రాకపోకలకు పాసులను తప్పనిసరి చేస్తూ నిర్బంధం చేయడం కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకమన్నారు. ఒకవైపు ప్రధాని నరేంద్ర మోడీ అన్ లాక్ చేస్తుంటే యానాంలో లాక్‌డౌన్‌ను అమలు చేయడం సరికాదన్నారు. యానాం పరిపాలనాధికారి చర్యల కారణంగా స్థానికంగా ఉన్న వ్యాపారులంతా శాశ్వతంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. యానంల కనీసం వైద్యపరీక్షలు కూడా నిర్వహించట్లేదన్నారు.

## యానాంలో ప్రవేశానికి పాస్‌లు

**యానాం** : కరోనా భద్రతా చర్యల్లో భాగంగా యానానికి బయటి నుంచి వచ్చే వారి రాకపోకలను నియంత్రించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా శుక్రవారం పాస్‌లను జారీ చేస్తున్నారు. స్థానిక ఎస్‌టిపిపి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మూడు కౌంటర్లలో పాసులు జారీ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. అక్కడికి వచ్చిన దరఖాస్తుదారుల వివరాలు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో తీసుకొని పాస్‌లను అక్కడికక్కడే అందించారు. పాస్ లను పొందేందుకు స్థానికులు, ఇతర ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు భారీ సంఖ్యలో వచ్చారు. ఈ పాస్‌లు ఈనెల 22 నుంచి సెప్టెంబర్ 30 వరకు పనిచేస్తాయని అధికారులు తెలిపారు.

SAKSHI

20 JUN 2020

# యానాం నివాసితులకు పాస్‌ల జారీ ప్రారంభం

యానాం: కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో యానాం ప్రాంతీయులు ఆంధ్రప్రదేశ్ లోనికి వెళ్లి, రావడానికి వీలుగా యానాం పాలనాయంత్రాంగం చేపట్టిన పాస్‌ల జారీ ప్రక్రియ ప్రహసనంగా మారింది. శుక్రవారం నుంచి మూడురోజులు స్థానిక ఎస్‌టీపీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాస్‌లు జారీచేస్తున్నట్లు అధికారులు ప్రకటించడంతో ఉదయం నుంచే వందలాదిగా జనం తరలిరావడంతో వారిని భౌతికదూరం పాటించేలా చేయడంలో పోలీసుయంత్రాంగం ఎంతో కష్టపడాల్సివచ్చింది. ఇన్‌చార్జి ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ, సీఐ గూటం శివగణేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును భారీగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా యానాంలో నివాసం ఉంటూ ఆంధ్రప్రదేశ్‌లో భూములు ఉన్న రైతులు, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారికి, వ్యాపారులకు, అత్యవసర సేవలు చేస్తున్న వారికి పాస్‌లను ఇవ్వాలని నిర్ణయించారు. ఆధార్‌కార్డులు, ఓటర్ కార్డులు ఉండగా మళ్లీ పాస్‌లు ఎందుకంటూ పలువురు అసహనం వ్యక్తం చేశారు. పాస్‌లు కాలపరిమితి సెప్టెంబర్ 15వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. పాస్ తీసుకునేందుకు ఓటరుకార్డు, ఆధార్‌కార్డు, నివాస తదితర ప్రభుత్వం జారీచేసిన ధ్రువపత్రాలను తనిఖీ అధికారులు



పాస్‌ల కోసం తరలివచ్చిన యానాం నివాసితులు

పరిగణలోనికి తీసుకున్నారు.

**ఆర్‌ఏఓ పరిశీలన...**

స్థానిక జూనియర్ కళాశాలలో జరుగుతున్న పాస్‌ల జారీ ప్రక్రియను ఆర్‌ఏఓ శివరాజ్‌మీనా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వ్యాప్తి చెందకుండా చేసే విధానంలో భాగంగా పాస్‌లను జారీచేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికందరికీ పాస్‌లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.

## 'ఏకపక్ష నిర్ణయాలతో వ్యాపారాలు సాగవు'

యానాం: లాక్‌డౌన్‌తో తీవ్రంగా దెబ్బతిన్న తమ వ్యాపారాలు అధికారుల ఏకపక్ష నిర్ణయాలతో మరింత దిగజారే పరిస్థితి నెలకొనివుందని యానాం వర్తక సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మార్చి నుంచి షాపులు తీసే పరిస్థితి లేకుండా పోయిందని దీంతో తామంతా ఇబ్బందులు పడ్డామని షాపుల అద్దెలు, విద్యుత్‌చార్జీలు, మున్సిపాలిటీ యూజర్‌చార్జీలు తదితరమైనవి భారమయ్యాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలి షాపులను తెరిచేందుకు అనుమతులు ఇవ్వడంతో కొంతమేర వ్యాపారాలు సాగుతున్న తరుణంలో అధికారులు మళ్లీ పాస్‌లు ఉంటేనే యానాంలోనికి అనుమతిస్తామని ఆదేశాలు జారీచేయడంతో తూర్పుగోదావరి జిల్లా నుంచి వచ్చే కస్టమర్లు ఎవరూ రాని పరిస్థితినెలకొంటుందని ఇలాగైతే వ్యాపారాలు నడపడం కష్టమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశమంతా అన్‌లాక్ చేస్తూ నిబంధనలు సడలిస్తుంటే యానాంలో దీనికి భిన్నంగా కఠినతరం చేస్తున్నారన్నారు. యానాం గ్రీన్‌జోన్‌లో ఉందని పుదుచ్చేరి, మాహే, కారైకల్ ప్రాంతాల్లో పాజిటివ్ కేసులు ఉన్నప్పటికీ ఇన్ని నిబంధనలు లేవన్నారు. ప్రభుత్వం వ్యాపారుల ప్రయోజనాలు కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

20 JUN 2020

# యానాంలో ప్రవేశానికి పాస్‌లు జారీ

## -భారీగా తరలివచ్చిన దరఖాస్తుదారులు



యానాం (ఇండస్ న్యూస్): తూర్పుగోదావరి జిల్లాలో కరోనా వైరస్ విజ ృంభిస్తున్న నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా యానాంలో రాకపోకలకు పాస్‌ల ప్రక్రియను శుక్రవారం అధికారులు నిర్వహించారు. స్థానిక ఎస్‌టీపీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన 3 కౌంటర్లలో పాసులు జారీ ప్రక్రియ జరిగింది. దరఖాస్తుదారుల వివరాలను తీసుకొని పాస్‌లను అక్కడికక్కడే అందజేశారు. పాస్‌లను పొందేందుకు స్థానికులు, ఇతర ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు ఎత్తున అక్కడికి చేరుకున్నారు. యానాం పోలీసులు బందోబస్తు నిర్వహించి భౌతిక దూరం పాటించేలా చర్యలు చేపట్టారు. లోపల ఎక్కువమంది జనం బారులు తీరడంతో తర్వాత వచ్చిన వారిని పోలీసులు వెనక్కి పంపించారు. యానాం పరిపాలనాధికారి శివరాజ్ మీనా, ఇన్‌చార్జి ఎస్పీ చోడిశెట్టి రాధాక ృష్ణ, సీఐ గూటం శివ గణేష్ పాస్‌ల జారీ ప్రక్రియను పర్యవేక్షించారు. కొత్తగా ఫోటో ఐడీతో జారీ చేస్తున్న పాస్‌లను ఈనెల 22 నుంచి చెక్ పోస్టుల వద్ద పరిశీలిస్తారు.

## అధికారుల నిర్ణయాలతో
# ప్రజలకు ఇబ్బందులు

యానాం (ఇండస్‌న్యూస్): యానాం ప్రభుత్వ యంత్రాంగం అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని అన్నం డిఎంకె పార్టీ యానాం విభాగం ప్రధాన కార్యదర్శి మంచాల సత్య సాయి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఊరి చుట్టూ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి యానాంలో రాకపోకలకు పాస్లు తప్పనిసరి చేస్తూ నిర్బంధం చేయటం కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకం అన్నారు. ఒకవైపు ప్రధాని దేశాన్ని నిర్బంధం నుండి అన్ లాక్ చేస్తుంటే యానాంలో లాక్ చేయడం సరికాదన్నారు. యానాం పరిపాలనాధికారి చర్య కారణంగా స్థానికంగా ఉన్న వ్యాపారులంతా శాశ్వతంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. యానాంలో ప్రస్తుతం ఎంతమంది దగ్గు, జలుబు, జ్వరముల తో బాధపడుతున్నారని వివరాలు ఎవరి వద్ద లేవన్నారు. కనీసం రాండమ్ వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం లేదని విమర్శించారు.

# వివాహిత ఆత్మహత్య

యానాం (ఇండస్‌న్యూస్) : యానాం ప్రాన్సుతిప్పలోని జీఎంసీ బాలయోగినగర్ మొదటి వీధిలో నివాసం ఉంటున్న ఓ వివాహిత గురువారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. జానాం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సలాది వెంకటస్వామికి ( 30 ) జగపతితో 12 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు వెంకటస్వామి ఉరి వేసుకుని ఆత్మహత్యకు ఒడిగట్టింది. మ ృతదేహాన్ని యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఎస్సై రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా పనుల శాఖ
# ఈఈగా సుబ్బరాజు



యానాం (ఇండస్ న్యూస్) : యానాం ప్రజా పనుల శాఖ ఈఈగా దారా సుబ్బరాజును నియమిస్తూ చీఫ్ సెక్రటరియేట్ వర్క్స్ కార్యదర్శి జి.కార్తీగేషన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు . ప్రస్తుతం సుబ్బరాజు పుదుచ్చేరి అది ద్రావిడ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (పాడ్కో)లో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన యానాంలో విధులు నిర్వహించారు. ప్రజాపనుల శాఖ ఈఈగా పదోన్నతి లభించడంతో పాటు స్వగ్రామమైన యానాంలో నియమితులయ్యారు. సోమవారం ఆయన యానాంలో బాధ్యతలు చేపట్టనున్నారు.

20 JUN 2020 SAKSHI

20 JUN 2020

## కేంద్రం సహకరించడం లేదు

### పుదుచ్చేరి సీఎం నారాయణసామి

యానాం: కరోనా నేపథ్యంలో ప్రభుత్వానికి కేంద్రం ఏ విధంగానూ సహకరించడం లేదని పుదుచ్చేరి సీఎం నారాయణసామి ఆరోపించారు. శుక్రవారం పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావుతో కలిసి పుదుచ్చేరిలోని ఇందిరాగాంధీ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుదుచ్చేరి వ్యాప్తంగా గత 17 రోజుల్లో 67శాతం కరోనా కేసులు పెరిగాయన్నారు. తమిళనాడు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి నుంచి వ్యాప్తి చెందిన కేసులు ఉన్నాయన్నారు.గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కరోనా విపరీతంగా ఉందని ఈ నేపథ్యంలో రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి కేంద్రం సహకరించాల్సి ఉన్న ప్పటికి ఎటువంటి సహాయచర్యలు చేపట్టలేదని